ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
శుక్రవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 39.7 | కనిష్ఠం 19.5



కామారెడ్డి
జిల్లా వార్తలు
5
శనివారం 5 ఏప్రిల్ 2025

పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించాలి

- డీఎల్‌పీవో శ్రీనివాస్

భిక్కనూరు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ప్రతీ గ్రామంలో పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని డీఎల్‌పీవో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం భిక్కనూరు మండల కేంద్రంతో పాటుగా మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో పారిశుధ్య పనులను, కంపోస్ట్ షెడ్డులు, నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీవో మాట్లాడుతూ గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీల్లోని మొక్కలు ఎండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కంపోస్టు షెడ్లలో తప్పనిసరిగా సేంద్రియ ఎరువుల తయారీ చేయాలన్నారు.





గతంలో రైతులకు అందించిన యంత్రాలు (ఫైల్)

రైతులకు.. వ్యవసాయ యంత్రాలు

- వ్యవసాయ పరికరాల పంపిణీకి ఏర్పాట్లు
- జిల్లాకు 453 యూనిట్లు మంజూరు
- రూ.97లక్షల నిధుల విడుదల
- కొనసాగుతున్న దరఖాస్తుల ప్రక్రియ
- ఈ నెలలో పంపిణీకి అధికారుల ఏర్పాట్లు

కామారెడ్డి, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ యంత్రాలను పంపిణీ చేసేందుకు సిద్ధమైంది. యంత్రికరణ పథకంలో భాగంగా అన్నదాతలకు వ్యవసాయ పనిముట్లను, యంత్రాలను అందించేందుకు జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా మొదటి విడత కింద జిల్లాకు 453 యూనిట్లను మంజూరు చేయగా రూ.97లక్షల నిధులను విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఆయా రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ పథకాన్ని నిరంతర ప్రక్రియగా చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించి కార్యాచరణ అమలు చేస్తోంది. ఈ నెలలోనే రైతులకు యంత్రాలను అందజేయనున్నారు.

ఆధునిక వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా..

ఆధునిక వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ ఏర్పాటు అనంతరం అప్పటి ప్రభుత్వం వ్యవసాయ యంత్రీకరణ పథకాన్ని తీసుకువచ్చింది. ఈ పథకం ఆరేళ్లుగా నిలిచిపోవడంతో రైతులు ఆధునికరణ వ్యవసాయంపై దృష్టి సారించే అవకాశాలు లేకుండా పోయింది. రాష్ట్ర ఏర్పాటు అనంతరం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నాలుగేళ్ల పాటు వ్యవసాయ యంత్రికరణ పథకాన్ని కొనసాగించింది. అప్పట్లో జిల్లాకు ఈ పథకానికి కోట్ల రూపాయలను కేటాయించింది. అయితే యంత్రికరణ పథకంలో అత్యధికంగా ట్రాక్టర్‌లు, హార్వెస్టర్‌లు ఆ పార్టీ కార్యకర్తలకే ఇచ్చారనే ఆరోపణలు పెద్ద ఎత్తున రావడంతో ఆ పథకం అబాసుపాలైంది. మరికొన్ని పరికరాలను కూడా రాయితీపై ఇచ్చినా రైతులకు ఉపయోగం లేకుండా పోయింది. పథకం అమలు, విమర్శల పాలు కావడంతో అప్పటి ప్రభుత్వం 2018లో పథకాన్ని నిలిపివేసింది. ఆ తర్వాత రైతులు, రైతు సంఘాల నేతలు ఈ పథకం అమలు కోసం డిమాండ్ చేసినా గత బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అమలులోకి తీసుకురాలేదు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయ యంత్రికరణ పథకాన్ని పునరుద్ధరించింది.

దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుంది

- తిరుమల ప్రసాద్, డీఏవో, కామారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యంత్రికరణ పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. ఈ పథకానికి సంబంధించి ప్రభుత్వం జిల్లాకు 453 యూనిట్లను కేటాయించగా రూ.97లక్షల నిధులను మంజూరు చేసింది. జిల్లాలోని రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నాం. నిబంధనల మేరకు అర్హులైన రైతులను గుర్తించి వారికి యూనిట్లను కేటాయిస్తాం.

తొలి విడతలో 453 యూనిట్లు

రాష్ట్ర ప్రభుత్వం తొలి విడత కింద జిల్లాకు 453 మంది రైతులకు యంత్రికరణ పథకం కింద పరికరాలను అందజేయనున్నారు. ఇందుకోసం 453 యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేసి రూ.97లక్షల నిధులను కేటాయించింది. ఇందులో 2 ట్రాక్టర్‌లు, మూడు గడ్డిచుట్టె యంత్రాలు, 76 రోట వేటర్‌లు, 74 స్ప్రేయర్‌లు, 200ల వరకు కల్టివేటర్‌లు, 1 డ్రోన్ స్ప్రేయర్‌లు ఉన్నాయి. ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ చేపడుతోంది. ఈ యంత్రికరణ పథకంపై రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించనున్నారు. గత ప్రభుత్వ హయాంలో వచ్చిన ఆరోపణలు విమర్శలకు తావివ్వకుండా పారదర్శకంగా పథకాన్ని అమలు చేయనుంది. ఈ పథకానికి సంబంధించిన పనిముట్లను రాయితీపై ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకంలో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం కూడా ఉంది. 50 శాతం రాయితీతో వ్యవసాయ పరికరాలను రైతులకు అందజేయనున్నారు. మిగితా 50 శాతానికి రైతులు వాటాగా చెల్లించాల్సి ఉంటుంది.

ఈ నెలలోనే పంపిణీకి సన్నాహాలు

కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ యాంత్రికరణ పథకం అమలుకు నిర్ణయించడమే కాకుండా ఈ యాసంగి నుంచే రైతులకు రాయితీపై యంత్రాలు అందజేయాలని భావించింది. అయితే కొంత ఆలస్యం కాగా సీజన్ ముగిసేలోగా రైతుల నుంచి దరఖాస్తులు తీసుకుంటుంది. ఈనెల 2వ వారం, మూడో వారంలో పరికరాలను కేటాయించనున్నారు. రైతులకు అవసరమైన ఉపకరణాలు, యంత్రాలను రాయితీపై సరఫరాకు జిల్లాల వారీగా రైతుల నుంచి ఉన్న డిమాండ్‌ను పరిగణలోకి తీసుకుంది. ఈ మేరకు జిల్లా వ్యవసాయశాఖ నుంచి ప్రభుత్వం నివేదిక తీసుకుంది. రైతులకు అందజేయాల్సిన పనిముట్లు, యంత్ర పరికరాల జాబితాలో 14 రకాల పరికరాలు ఉన్నాయి. రొటవేటర్లు, కల్టివేటర్లు, గడ్డిచుట్టె యంత్రాలు, స్ప్రేయర్‌లు, డ్రోన్‌లు, ట్రాక్టర్‌లతో పాటు ఇతర యంత్రాలు ఈ జాబితాలో ఉన్నాయి.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు (ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

రేషన్ షాపులకు సన్న బియ్యం

రవాణా వేగవంతం చేయాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సన్న బియ్యం సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వ శాంతికుమారితో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 రూపాయలకు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా దొడ్డు బియ్యం సరఫరా చేశామని, చాలా పెద్దమొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలివెళ్లేదని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేద ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 578 రేషన్ దుకాణాలకు 5571.80 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరాకు గాను, 5527.04 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం జిల్లాలోని చౌకధరల దుకాణాలకు సరఫరా చేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచామని తెలిపారు. ప్రజా పంపిణీ కార్యక్రమాన్ని ఈనెల 15వ తేదీలోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రాజేందర్, డీఎస్‌వో మల్లికార్జున్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల దరఖాస్తులను పరిశీలించాలి

కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): పట్టణ ప్రాంతాల్లో రేషన్‌కార్డుల దరఖాస్తులను వార్డు ఆఫీసర్స్ పరిశీలించాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో మున్సిపల్ కమిషనర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో ప్రజాపాలనలో రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వాటిని మున్సిపల్ వార్డు ఆఫీసర్స్ పరిశీలించాలని తెలిపారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు పరిశీలించాలన్నారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ సిబ్బంది పరిశీలించాలన్నారు. ఆయా దరఖాస్తులను ఇంటింటికీ తిరిగి పరిశీలించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించే పనులను పంచాయతీ కార్యదర్శులు, పట్టణ ప్రాంతాల్లో వార్డు ఆఫీసర్స్ పరిశీలించాలని తెలిపారు. ఈ సమావేశంలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌రెడ్డి, శ్రీహరి, మహేష్‌లు పాల్గొన్నారు.

యాసంగి సీజన్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

యాసంగి సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్లకు కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో పౌర సరఫరాలు, సహకార శాఖ అధికారులు, వ్యవసాయం, మార్కెటింగ్, గ్రామీణాభివృద్ధి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్లలో జిల్లా వ్యాప్తంగా 446 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ఇప్పటి వరకు 33 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించామన్నారు. ఇప్పటి వరకు 686 టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించారు. మిగతా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, అవసరమైన టార్పాలిన్ తూకం మిషన్లు, తేమ కొలిచే యంత్రాలు, ప్యాడీ క్లీనర్స్ క్యాలిపర్స్‌లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యంను ఆయా మిల్లులకు తరలించాలన్నారు. అకాల వర్షాల వల్ల రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా టార్పాలిన్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో 15 జొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. ప్రభుత్వ అనుమతులు రాగానే జొన్న పంట కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని తెలిపారు. మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు కేంద్రాలకు టార్పాలిన్, తేమ కొలిచే యంత్రాలు, క్యాలిపర్, తూకం యంత్రాలను సరఫరా చేయాలని జిల్లా మార్కెటింగ్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, డీఎస్‌వో మల్లికార్జున్‌బాబు, జిల్లా సహకార అధికారి రామ్మోహన్, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ మహేష్ కుమార్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల

నిర్మాణాలను వేగవంతం చేయాలి

డీఆర్‌డీఏ పీడీ సురేందర్

లింగంపేట, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలో పైలెట్ గ్రామంగా ఎంపిక చేసిన ఎల్లారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని డీఆర్‌డీఏ పీడీ సురేందర్ అన్నారు. ఆయన శుక్రవారం లింగంపేట మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, ఈజీఎస్ క్షేత్ర సహాయకులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులకు మార్కింగ్ ఇచ్చి వెంటనే పనులు ప్రారంభించేలా వారిని ప్రోత్సహించాలని ఆయన కార్యదర్శులకు సూచించారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం తీసుకున్న దరఖాస్తుల్లో అర్హులైన లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలని ఆయన తెలియజేశారు. గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. మురికి కాలువలను శుభ్రం చేయాలని ఆయన ఆదేశించారు. గ్రామాల్లోని రైతులకు ఫిష్ పాండ్స్ నిర్మాణం కోసం రైతులకు అవగాహన కల్పించాలని ఫిష్ పాండ్స్ నిర్మాణం వల్ల రైతులకు లాభంతో పాటు భూగర్భ జలాలు పెరుగుతాయని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్, ఎంపీవో మలహరి, ఏపీవో నరెందర్‌లతో పాటు కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు ఉన్నారు. అనంతరం మండలంలోని గురుకుల పాఠశాలలు కస్తూర్బా, మైనారిటీ గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మైనారిటీ గురకుల పాఠశాలల్లో కాయగూరలు, ఇతర వంట సామగ్రిని తనిఖీ చేశారు.



గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న పీడీ

అక్రమ నియామకాలను రద్దు చేయాలి

- ప్రిన్సిపాల్, ఏజెన్సీ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలి
- మెడికల్ కళాశాల వద్ద విద్యార్థి సంఘాల నాయకుల నిరసన
- అడ్డుకున్న పోలీసులు

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మెడికల్ కళాశాలలో అక్రమ పద్ధతిలో చేపట్టిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాలను వెంటనే రద్దు చేయాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మెడికల్ కళాశాల వద్ద విద్యార్థి సంఘ నాయకులు, పలువురు నిరుద్యోగులు నిరసన తెలిపారు. కళాశాల వద్దకు విద్యార్థి సంఘ నాయకులు, నిరుద్యోగులు రాగానే దేవునిపల్లి ఎస్ఐ రాజు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. పలువురు నాయకులను అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించగా మరికొందరు నాయకులు కళాశాల వద్దకు వెళ్లి బైఠాయించారు. తాము శాంతియుతంగా నిరసన తెలుపుతామని పోలీసులు అక్రమ అరెస్టులు చేస్తే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆ తర్వాత కళాశాల వద్ద నిరసనకు దిగడంతో సీఐ రామన్ వచ్చి విద్యార్థి సంఘ నాయకులను నిరసన విరమించాలని కోరారు. అయినప్పటికీ ప్రిన్సిపాల్, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల నియామకాల్లో అవకతవకలు జరిగాయని వెంటనే వాటిని రద్దు చేయాలని అన్నారు. ఈ నోటిఫికేషన్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించలేదని ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు పలువురు నిరుద్యోగులు ఫిర్యాదు చేస్తే కమిషన్ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఒకవేళ కమిషన్ ఆదేశాలు పాటిస్తే ఎందుకు కొత్త నోటిఫికేషన్ వేయకుండా పాత నోటిఫికేషన్ ద్వారానే ఉద్యోగాలు భర్తీ చేశారో చెప్పాలని అన్నారు. ఎక్కడైన మెరిట్ లిస్టు వేసి నియామక పత్రాలు అందిస్తారు కానీ ఇక్కడేమో నియామక పత్రాలు అందించి మెరిట్ లిస్టు వేశారని అన్నారు. మెరిట్ లిస్టు వేసిన దాంట్లో అర్హులైన వారి సర్టిఫికెట్లు గల్లంతూ చేసి వారికి డబ్బులు ఇచ్చిన వారికి ఎక్కువ మార్కులు కేటాయించి ఉద్యోగాలు వచ్చేలా చేశారని అన్నారు. మ్యాన్‌పవర్ ఏజెన్సీ మధ్యవర్తులను పెట్టుకుని లక్షల్లో డబ్బులు వసూలు చేసిందని అందుకు కళాశాల సిబ్బంది వత్తాసు పలుకుతూ ఉద్యోగాల భర్తీ చేపట్టారని ఆరోపించారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించి ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేసి విచారణ జరపాలని, ఉద్యోగాలు పొందిన వారి ఒరిజినల్స్ పరిశీలిస్తే ఎంతమందిని అక్రమంగా నియమించారనేది బట్టబయలు అవుతుందని అన్నారు. ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేయకపోతే సోమవారం తర్వాత పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీవీఎం రాష్ట్ర కార్యదర్శి విఠల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అరుణ్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్‌కుమార్, బీడీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేందర్, సురేష్, మణికంఠ, అర్బస్‌ఖాన్, ప్రభాకర్, మణికంఠ, రాహుల్, శివ, శ్రావణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



మెడికల్ కళాశాల ఎదట నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘ నాయకులు

కలెక్టరేట్ వద్ద మరో రెండు యూనియన్ల నిరసన

మెడికల్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల్లో జరిగిన అవకతవకలపై టీఎన్ఎస్ఎఫ్, తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బాలు, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్‌లు మాట్లాడుతూ 50 ఉద్యోగాల కోసం 700 మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకుంటే అందులో అనర్హులకే ఉద్యోగాలు ఇచ్చారని, ఏ ప్రాతిపదికన ఇవ్వడం జరిగిందో వివరాలు ఇప్పటికీ వివరించలేదన్నారు. రోస్టర్ నిబంధనలకు ఉద్యోగాలు పొందిన వారి రోస్టర్ వివరాలకు ఏ మాత్రం సంబంధం లేదని దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించాలన్నారు. తప్పుడు మార్గంలో ఉద్యోగాలను పొందిన వారిని తొలగించకపోతే హైకోర్టును ఆశ్రయించి అర్హులకు న్యాయం చేసే వరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, నవీన్, సంతోష్, సందీప్, బాలకృష్ణ, ప్రభు, విష్ణువర్ధన్, నవనీత్, రాహుల్, రంజిత్, సాయి, అంజి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి



భిక్కనూరులో చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

భిక్కనూరు/దోమకొండ/కామారెడ్డి టౌన్/ రామారెడ్డి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. శుక్రవారం భిక్కనూరు, దోమకొండ, కామారెడ్డి, రాజంపేట, రామారెడ్డిలో చెక్కులు లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. భిక్కనూరు రైతువేదికలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 16 మందికి కల్యాణలక్ష్మి, 47 మందికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కామారెడ్డి పట్టణానికి చెందిన 64 మందికి సీఎంఆర్ఎఫ్, 36 మందికి కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను, 20 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. రాజంపేటలో 16 మంది సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఇద్దరికి కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. రామారెడ్డిలోని పలు గ్రామాల 18 రైతులకు సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని గుర్జకుంట గ్రామానికి చెందిన కొందరు రైతులు విద్యుత్ కనెక్షన్‌లకై ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారులకు విన్నవించినా సమస్య పరిష్కా రం కావడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివప్రసాద్, ఎంపీడీవో రాజ్‌కిరణ్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



ప్రత్యేక పాలన అస్తవ్యస్తం

- గ్రామాలకు వెళ్లని ప్రత్యేక అధికారులు
- కార్యదర్శులపైనే పెరిగిన పని భారం
- పట్టించుకోని జిల్లా ఉన్నతాధికారులు

7

కల్లెడలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సన్మానిస్తున్న పూర్వవిద్యార్థులు

మాక్లూర్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి) : ఆలూర్ మండలంలోని కల్లెడ గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్న పాఠశాలలో శుక్ర వారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. 2000-2001లో పదోతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 25 సంవత్సరాల అనంతరం పాతజ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఉల్లాసభరితంగా గడిపారు.

ముప్కాల్:బాల్కొండ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు శుక్రవారం పూర్వవిద్యార్థుల సమ్మేళం జరుపుకున్నారు. 1982 సంవత్సరానికి చెందిన బ్యాచ్ 42 సంవత్సరాల తర్వాత ఒకేచోట కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.

మోదీ, అమిత్‌షా చిత్రపటాలకు క్షీరాభిషేకం

ఎడపల్లి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : ఉభయ సభలలో వక్ఫ్ బోర్డు బిల్లు ఆమోదం పొందడంతో శుక్రవారం మండల కేంద్రలోని శివాజీ విగ్రహం వద్ద ప్రధానీ నరేంద్ర మోడీ, అమిత్ షా ఇతర నాయకుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్ మాట్లాడుతూ బీజేపీ ముస్లిం వ్యతిరేక పార్టీ కాదని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్‌సభ్యులు కందగట్ల రాంచందర్, జిల్లా కార్యవర్గ సభ్యులున్నారు.

బార్ అసోసియేషన్‌కు నామినేషన్ల దాఖలు

ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో మొదటిరోజు అధ్యక్ష, ఉపాధ్యక్ష, జనరల్ సెక్రటరీ పదవికి నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు చర్యాల జగన్, కొత్తపల్లి రాములు తెలిపారు. శుక్రవారం అధ్యక్ష పదవికి జక్కుల శ్రీదర్, టికే. కొనేరు, విజయలక్ష్మీ, ఉపాధ్యక్ష పదవికి గట్టడి ఆనంద్, ప్రవీణ్‌చందర్, జనరల్ సెక్రటరి పదవికి గుంజాల సుదర్శన్‌లు నామినేషన్‌లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

బాధిత మహిళా కుటుంబానికి ఆర్థిక సహాయం

భీమ్‌గల్ రూరల్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి):మండలంలోని చేంగల్ గ్రామంలోని జీవనజ్యోతి మహిళా సంఘంలో సభ్యురాలైన తలారి శారద అనే మహిళ అనారోగ్యంతో ఇటీవల మరణించింది. దీంతో ఆ కుటుంబానికి గ్రామ మహిళాసంఘాల సభ్యులు అండగా నిలిచారు. శుక్రవారం బాధిత కుటుంబానికి లక్ష్మీ గ్రామ మహిళా సంఘం సభ్యులు జమ చేసిన రూ.5000 ఆర్థిక సహాయాన్ని, నిత్యావసర సరుకులను ఐకేపీ సీనియర్ సీసీ గడాల రఘుపతి మృతురాలి కూతురు రోషియాకు అందజేశారు. కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు సంగెం స్రవంతి, వివోలు లక్ష్మీ, రూప, పల్లికొండ లక్ష్మీ పాల్గొన్నారు.

డ్రైనేజీలు శుభ్రం చేయించిన అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

భీమ్‌గల్ రూరల్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని మెండోర గ్రామంలో మురుగు కాలువలు, చెత్తాచెదారంతో నిండిపోయింది. శుక్రవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో గ్రామంలో కంపుకొడుతున్న డ్రైనేజీలు అనే ప్రచురితమైనది. ఈ వార్తకు గ్రామ పంచాయితీ అధికారులు స్పందించి మురుగు కాలువల్లో నిండిపోయిన చెత్తా చెదారాలను తొలగించారు. దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్‌చల్లారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

పెద్ద కొడప్‌గల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాటేపల్లి గ్రామంలో శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు వివిధ పథకాలకు సంబంధించిన చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు చిప్ప మోహన్ మాట్లాడుతూ మండలంలోని ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మల్ల ప్ప పటేల్, గంగాగౌడ్, మోహీద్దీన్, ఇస్మాయిల్, యూసుఫ్, పాండు నాయక్, బార్యానాయక్, చాంద్‌పాష, శంకర్, మొగులయ్య, రియాజ్, రాంచందర్, సుధాకర్ పాల్గొన్నారు.

'ప్రజారోగ్య సంరక్షణపై అవగాహన కల్పించండి'

పెద్ద కొడప్‌గల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): రానున్న రోజుల్లో మండల ప్రజలు వేసవి కాలం దృష్ట్యా అనారోగ్యానికి గురికాకుండ సంరక్షణ చర్యలు తీసుకోవాలని మండల హెల్త్ సూపర్‌వైజర్ ప్రిసిల్లా ఆశ కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం ప్రాథమిక ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన ఆశ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు మహానంద, కల్పన, భారతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

పెద్దకొడప్‌గల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నతక్కడ్‌పల్లి గ్రామంలో లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రెడ్డి సూచించారు. మండలంలోని తక్కడ్‌పల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం మండలంలో తక్కడ్‌పల్లి గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. ఈ పథకం కింద ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు.

రామారెడ్డి ఐకేపీ రికార్డులను తనిఖీ చేసిన అధికారి

రామారెడ్డి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రంలోని ఐకేపీ ఏపీఎం కార్యాలయంలో శుక్రవారం అంతర్గత సెర్ప్ సీటీఓ ఆడిటర్ జనార్దన్ ఆకస్మిక తనిఖీ చేశారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏపీఎం ప్రసన్న కుమార్, అధ్యక్షురాలు సుజాత, అకౌంటెంట్ అనిలా పాల్గొన్నారు.

సీఎంపై అనుచిత వ్యాఖ్యలు తగదు

రామారెడ్డి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రిపై కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని శుక్రవారం రామారెడ్డి జడ్పీటీసీ నారెడ్డి మోహన్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిని పట్టుకొని పాలేరు అనడం దొరహంకారానికి నిదర్శనమని అన్నారు. ప్రభుత్వానికి మంచి సలహాలు ఇస్తూ, తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. మీరు ఇలా గానే మాట్లాడితే రేవంతన్న సైన్యం మీకు సరైన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు.

ఆలయంలో గజస్తంభం ప్రతిష్ఠాపన

రామారెడ్డి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం గజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి శ్రీ పార్వతి రాజేశ్వరి స్వామి ఆలయాల ఉత్సవాల ప్రతినిధులు మాట్లాడారు. త్వరలో భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీ పార్వతి రాజేష్ స్వామి వాళ్ళ ఉత్సవాలను వైభవంగా నిర్వహించడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు శంకర్ గౌడ్, రవీందర్ గౌడ్, మహిపాల్, బండి ప్రవీణ్, అంజయ్య, నర్సా గౌడ్, నరసింహులు, వడ్ల స్వామి, వల్లి నారాయణ, యువకులు పాల్గొన్నారు

ఫోరంను రైతులు, వినియోగదారులు వినియోగించుకోవాలి

● సీజీఆర్‌ఎఫ్‌టీజీ ఎన్‌పీడీసీఎల్ చైర్మన్

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 4: (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ వినియోగదారులు తమకెదురవుతున్న విద్యుత్‌సమస్యలను వినియోగదారుల ఫోరం ద్వారా పరిష్కరించుకోవచ్చుని చైర్మన్ సీజీఆర్ఎఫ్ టీజీ ఎన్‌పీడీసీఎల్ ఎరుకల నారాయణ అన్నారు. శుక్రవారం కమ్మర్‌పల్లి మండల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆపరేషన్ డివిజన్ మోర్తాడ్ పరిధి గ్రామాల సబ్‌స్టేషన్లు ఏర్గట్ల, కమ్మర్‌పల్లి మోర్తాడ్, బషీరాబాద్ విద్యుత్ వినియోగ దారులఫిర్యాదులు పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్-11) నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యుత్ వినియోగదారులు



మాట్లాడుతున్న చైర్మన్

ఎదుర్కుంటున్న సమస్యలను నేరుగా గాని వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాప్‌లలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఫిర్యాదులు చేసి పరిష్కారం పొందాలని సూచించారు. 8 జిల్లాలల్లో ప్రతీ నెల పరిష్కారవేదికలు ఏర్పాటు చేసి రైతులు, గృహవినియోగదారులు ఎదుర్కుటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారిస్తున్నామని తెలిపారు. సమావేశంలో డీఈ ఆర్మూర్ రాజేశ్వర్, ఏడీఈ మోర్తాడ్ బీ.వినోద్, కమ్మర్‌పల్లి, మోర్తాడ్ ఏఈలు అన్నయ్య, అల్లాపూర్ రమేష్, సబ్‌ఇంజనీర్‌లు హమీద్, గంగాధర్, ఎస్ఎల్ నాగభూషణం పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల సంఖ్య పెంచాలి

● జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేశ్వరి

బోధన్‌రూరల్,ఏప్రిల్4(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ కాన్పులు పెంచాలని, మతా, శిశు మరణాలను తగ్గించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేశ్వరి అన్నారు. శుక్రవారం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా వర్కర్లతో పాటు వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశావర్కర్లు గర్భిణులకు ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు. గైనకాలాజిస్టు వైద్యులు మానవత్వంతో వైద్య సేవలు అందించాలన్నారు. అత్యవసరం అయితే తప్ప జిల్లా కేంద్రానికి రిఫర్ చేయవద్దన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ రాహుల్, ఆర్ఎంవో డాక్టర్ రహీంలతో వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రిలో మాట్లాడుతున్న జిల్లా వైద్య అధికారిణి

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

● బోధన్ ఏసీపీ శ్రీనివాస్



శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ

బోధన్‌రూరల్,ఏప్రిల్4(ఆంధ్రజ్యోతి): ప్రజలు శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి పండుగలను, శోభాయాత్రలను ప్రశాంతంగా జరుపుకోవాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సున్నితమైన డప్పువాయిద్యాలతో పండుగలు జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐ వెంకట నారాయణ, రూరల్ సీఐ విజయ్ బాబులతో అన్ని మండలాల ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది, హిందు సంఘాల నాయకులు, హనుమాన్ స్వాములు, శ్రీరామ ఆలయ కమిటీ నిర్వాహకులు, హనుమాన్ ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి : శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి వేడుకలను ప్రజలు శాంతియుతంగా జరుకోవాలని రుద్రూరు సీఐ కృష్ణ సూచించారు. రుద్రూరు పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఆయా గ్రామాల నాయకులతో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా డీజేలు ఏర్పాటు చేసి ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని సూచించారు. కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని ఎస్‌ఐలు సాయన్న, సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చందూర్‌లో డీఎల్‌పీవో తనిఖీ

మోస్రా, ఏప్రిల్4(ఆంధ్రజ్యోతి): చందూర్ మండలంలో శుక్రవారం డీఎల్‌పీవో నాగరాజు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీని తనిఖీ చేశారు. లక్ష్మాపూర్ గ్రామ పంచాయతీని సందర్శించి నర్సరీ, కంపోస్ట్‌షెడ్, వైకుంఠధామం పరిశీలించారు. ఇందులో భాగంగా పంచాయతీ రిజిష్టర్ తనిఖీ చేశారు. అదే విధంగా చందూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సందర్శించి ఎల్ఆర్ఎస్ గురించి కార్యదర్శిని అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారని ఎంపీడీవో నీలావతి తెలిపారు. డీఎల్‌పీవో మొదటిసారి లక్ష్మాపూర్ గ్రామం వచ్చిన సందర్భంగా ఆయనను గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేందర్ శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో లక్ష్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేందర్, చందూర్ కార్యదర్శి శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే ఇసుక అనుమతులు

● జిల్లా మైనింగ్ ఏడీ విజయ్‌కుమార్ రాథోడ్

కోటగిరి, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): స్థానిక అవసరాలకు నిబంధనల మేరకు ఇసుక అనుమతులు ఇస్తున్నట్లు జిల్లా మైనింగ్ ఏడీ విజయ్ కుమార్ రాథోడ్ పేర్కొన్నారు. కోటగిరి తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ గంగాధర్‌తో ఆయన సమావేశమయ్యారు. పొతంగల్ మండలంలోని మంజీర నది తీరంలో ఇసుక అనుమతులపై ఆరా తీశారు. కోటగిరి, వర్ని, రుద్రూరు, చందూర్, మోస్రా మండలాల పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ పనులకు ఇసుక అనుమతులు ఇస్తున్నట్లు తహసీల్దార్ వివరించారు. ట్రాక్టర్‌కు 660రూపాయల చొప్పున డీడీ తీసుకుని ఇసుక పర్మిట్లు జారీ చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ ఖజానాకు 23లక్షల రూపాయలు జమ చేసినట్లు ఆయన తెలిపారు. ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

'కొనుగోలు కేంద్రాలు వినియోగించుకోవాలి'

బోధన్‌రూరల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. శుక్రవారం బోధన్ మండలంలోని పెంటాఖుర్దు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, ఇతర అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు రికార్డులను పరిశీలించారు. రైతులు దళారులకు ధాన్యం విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. ఆయన వెంట సంబంధిత శాఖ అధికారులు తదితరులున్నారు. మహిళ సంఘాల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ అన్నారు. శుక్రవారం బోధన్ మండలంలోని రాంపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు.

కోటగిరి: రైతులకు గిట్టుబాటు ధరను అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు సూచించారు. మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ గంగాధర్, విండో అధ్యక్షులు కూచి సిద్దు, ఏఎంసీ వైస్ చైర్మన్ అనిల్ పాల్గొన్నారు. రుద్రూరు మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబు ప్రారంభించారు.

రెంజల్ : రైతులు పండిస్తున్న ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొబిన్ ఖాన్ మొబిన్ ఖాన్ అన్నారు. శుక్రవారం మండలంలోని బాగేపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారుల పాలు చేయకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలన్నారు.

ఎడపల్లి : మండలంలోని ఎడపల్లి, కుర్నాపల్లి కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రాష్ట్ర అధికారులు తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు నీళ్ళు, నీడ కల్పించాలని సూచించారు. తనిఖీలో రాష్ట్ర సివిల్ సప్లై, ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్, తూనికలు కొలతల అధికారులు పాల్గొన్నారు.

మోర్తాడ్:మండలంలోని పాలెం, మోర్తాడ్ గ్రామాలలో శుక్రవారం ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను నాయకులు ప్రారంభించారు. పాలెంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సయ్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరక్టర్లు మహిపాల్, నవీన్ పాల్గొన్నారు.

డొంకేశ్వర్ : కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డొంకేశ్వర్ సొసైటీ చైర్మన్ భరత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గాదెపల్లి గ్రామంలో వరికొనుగోలు కేద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో వరిధాన్యం విక్రయిస్తే బోనస్‌గా కూడా వస్తుందని తెలిపారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

● ఎమ్మెల్సీ బల్మురి వెంకట్



మెండరలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

మెండోర, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తింటి ముత్యం రెడ్డి అధ్యక్షతన జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ పాదయాత్ర ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సలీం, టౌన్ అధ్యక్షుడు గుండోజి రవి పాల్గొన్నారు.

ముప్కాల్ : బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ముత్యాల సునీల్‌కుమార్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలకు సమాన హక్కులు కల్పించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ భారతీయ పౌరుడిపై ఉందన్నారు.

ఆర్మూర్ రూరల్ : దేశ ప్రజలకు సమానహక్కులను అందించిన భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతీభారతీయ పౌరుడిపై ఉందని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ముని పల్లిసాయిరెడ్డి శుక్రవారం అన్నారు. ఆలూర్ మండల కేంద్రం, దేగాం గ్రామంలో జైభీమ్, జైబాపు, జైసంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు.

నవీపేట్: మండలంలోని నాగేపూర్, ఫకీరాబాద్, మిట్టాపూర్, యంచ, మద్దెపల్లిలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతిరెడ్డి రాజిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్, మహిపాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్, శ్రీనివాస్, గోపాల్ లున్నారు.

నందిపేట : మండలంలోని తల్వేద గ్రామంలో శుక్రవారం జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ నిర్వహించారు. ఇందులో భాగం గా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి, కాంగ్రెస్ పార్టీ జెండాలను ఎగరవేశారు. కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, చింరాజ్‌పల్లి సొసైటీ చైర్మెన్ బొంకం గంగారెడ్డి నాయకులున్నారు.

బోధన్‌రూరల్ : రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ అన్నారు. బోధన్ పట్టణంతో పాటు మండలంలోని హున్సా, ఖాజాపూర్, ఆయా గ్రామాలలో శుక్రవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాషా మొయినోద్దీన్, మార్కెట్ కమిటీ ఇన్‌చార్జి చైర్మన్ శంకర్, మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావులున్నారు.

ఎడపల్లి : ప్రజాస్వామ్య పరిరక్షణ అందరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ రావు, సంజయ్ ఉన్నారు.

వేల్పూర్ : మండలంలోని కొత్తపల్లి, వాడి, అక్లూర్, మోతె, రామన్నపేట్ గ్రామాలలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్ర మాన్ని శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సారెడ్డి ప్రారంభించారు.

రెంజల్ : ప్రజాస్వామ్య పరిరక్షణకు అందరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొబిన్ ఖాన్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ నాయకులు కళ్యాపూర్, కిసాన్ తండా, కూనేపల్లి, బాగేపల్లి గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు.

రేషన్‌షాపులలో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు

ఎడపల్లి, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర టాస్క్ ఫోర్స్ అధికారులు శుక్రవారం పలు రేషన్ దుకాణాలను తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా ఎడ పల్లి మండల కేంద్రంలోని 3వ నెంబరు రేషన్ దుకాణాన్ని, దాంతో పాటు మండలంలోని బాపునగర్ గ్రామంలో గల రేషన్ దుకాణాన్ని రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బియ్యం బస్తాల తూకాన్ని, బియ్యం నాణ్యతను పరిశీలించారు. అనంతరం రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్‌ఓ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ దుకాణాల్లోకి వచ్చిన బియ్యం బస్తాల తూకంలో తేడా ఉందని రేషన్ దుకాణదారుడు తెలుపగా బియ్యం బస్తాల తూకాన్ని పరిశీలించగా బస్తా 50 కిలోలు ఉందన్నారు. బాపునగర్, వడ్డాపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలతో కలిపి 7 క్వింటాళ్ళ 31కిలోల బియ్యం తక్కువగా వచ్చాయని గుర్తించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు టాస్క్‌ఫోర్స్ ఎస్సై ఎన్. శ్రీనివాస్ రావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉపతహసీల్దార్ ఎం. శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే బాధ్యత అధికారులదే

● ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

ఆర్మూర్‌రూరల్ ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వపథకాలు ప్రజలకు చేరవేసే బాధ్యత అధికారులపైనే ఉందని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాప్ కార్యాలయంలో శుక్రవారం నియోజక వర్గ పరిధిలోని వివిధ మండలాల, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవి కాలంలో గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద వివిధ మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఎంత వరకు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న నివాస గృహాలకు మున్సి పల్ అనుమతితోని నిర్మాణాలు చేపట్టాలని, లేని పక్షంలో వాటి నిర్మాణాలను అడ్డుకోవాల ని ఆదేశించారు. ఇప్పటివరకు వేసిన వెంచర్లలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉండేలా చూడాలని ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వభూములను గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడైన, ఎవరైనా ప్రభుత్వ భూములను, ఇరిగేషన్ భూములను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఆర్డీవో రాజాగౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజు, వివిధ మండలాల అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

బీటీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



బీటీ రోడ్డు ప్రారంభిస్తున్న మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి

వేల్పూర్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ నుంచి పచ్చలనడ్కుడ గ్రామం వరకు బీటీ డబుల్‌రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం వేల్పూర్ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ గడ్డం నర్సారెడ్డి ప్రారంభించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. మండలకేంద్రానికి వెళ్ళేందుకు పచ్చలనడ్కుడ, వాడి, కొత్తపల్లి గ్రామాల ప్రజలకు ఈ రోడ్డు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు మల్లేష్, జిల్లా కార్యదర్శి దామోదర్‌గౌడ్, సహకార సంఘం డైరెక్టర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీవో

వేల్పూర్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని 102 అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఎంపీవో సాయిలు పరిశీలించారు. కేంద్రంలోని పిల్లల హాజరు రికార్డు, ప్రభుత్వం సరఫరా చేసిన పౌష్టికాహారానికి సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, పిల్లలు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

కోటగిరి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని కోటగిరి ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. కోటగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నభోజనాన్ని ఎంపీడీవో తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట ఎంఈవో శ్రీనివాస రావు తదితరులున్నారు.

న్యూసెన్స్‌కేసులో ఇద్దరికి జైలు

బోధన్‌రూరల్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): బోధన్ రూరల్‌పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరు వ్యక్తులు ప్రతిరోజు తాగి మద్యం మత్తులో డయల్ 100కు కాల్‌చేసి పోలీసుల విధులను దుర్వినియోగం చేస్తున్నారని బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. వారిని గుర్తించి బోధన్ కోర్టులో హాజరుపర్చగా కోర్టు న్యాయాధికారి శేషతల్ప సాయి వారికి రెండు రోజుల పాటు జైలుశిక్ష విధించారన్నారు. బోధన్ పట్టణంలోని గోశాల రోడ్డులో రాత్రి టీస్టాల్ నిర్వహించడంతో శుక్రవారం అతనిని కోర్టులో హజరుపర్చగా న్యాయాధికారి ఒకరోజు జైలుశిక్ష విధించారన్నారు. యాక్సిడెంట్ కేసులో నిందితుడికి బోధన్ కోర్టు న్యాయాధికారి 10వేల రూపాయల జరిమానా విధించారని బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. పూజిత అనే మహిళకు 2019లో జరిగిన యాక్సిడెంట్ ఘటనలో శుక్రవారం కోర్టులో వాదోపవాదలు విన్న న్యాయాధికారి మహ్మద్ రాఫే అనే నిందితుడికి రూ.10వేల జరిమానా విధించారు.

ముప్కాల్ : మండలంలోని నల్లూర్ గ్రామానికి చెందిన వయ్య నిఖిల్ మద్యం సేవించి వాహనం నడుపగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పోలీసులకు పట్టుబడ్డాడు. ఆర్మూర్ కోర్టు మెజిస్ట్రేట్ ఒక రోజు జైలు శిక్ష విధించినట్లు ముప్కాల్ ఎస్సై రజినీకాంత్ తెలిపారు.

ఆర్మూర్ టౌన్ :100 డైల్‌కు ఫోన్ చేసి న్యూసెన్స్ చేసిన రాజ్ కుమార్ అనే వ్యక్తికి శుక్రవారం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ మూడురోజుల జైలు శిక్షను విధించినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

రెడ్డికా సంఘం మండల అధ్యక్షుడిగా బోయిడి శ్రీనివాస్ ఎన్నిక

నవీపేట, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): రెడ్డికా సంఘం మండల కమిటీ సమావేశం శుక్రవారం మండలంలోని కోస్లీ పంచాయతీ పరిధిలోని ఫకీరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డికా సంఘం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బోయిడి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చందరి ప్రవీణ్, కోకా రాజేశ్వర్, బుయ్య శ్రీనివాస్, జడల నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా దీటీ సురేష్, కార్యదర్శిగా ఎత్తొండ గంగాధర్, కోశాధికారిగా జడల దేవరాజ్, సంయుక్త కార్యదర్శులు లొట్ట శివ కుమార్, ముద్ద శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా పెంట అబ్బన్న, గుమ్ముల బాలరాజులను ఎన్నుకున్నారు.

బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా సాగర్

బోధన్‌రూరల్,ఏప్రిల్4(ఆంధ్రజ్యోతి): బోధన్ కోర్టు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా సాగర్‌ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ఆయనను సన్మానించారు. న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు నర్సింహా రెడ్డి, కోటేశ్వర్ రావు, సీనియర్ న్యాయవాదులు తదితరులున్నారు.

జన్నేపల్లి ఎస్ఎస్ఆర్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

నవీపేట, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జన్నేపల్లి ఎస్ఎస్ఆర్ సీనియర్ సెకండరి సీబీఎస్ఈ పాఠశాలలో శుక్రవారం పట్టభద్రుల రోజు నిర్వహించారు. పూర్వ ప్రాథమిక విద్య పూర్తి అయిన విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో అడుగు పెడుతుండగా ప్రాథమిక పాఠశాల స్థాయి పూర్తి చేసుకుని ఉన్నత పాఠశాలలోకి అడుగు పెడుతున్న విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మారయ్య గౌడ్, సీఈవో హరిత గౌడ్, ప్రిన్సిపాల్ భాస్కర్, డైరెక్టర్ హర్షిత్ గౌడ్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగిపై దాడి.. రూ.5 వేల జరిమానా

మెండోర, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని పోచంపాడు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి అసిస్టెంట్ లైన్‌మెన్ అరిఫ్ హుస్సేన్‌పై దాడి చేసిన రాహుల్ అనే వ్యక్తికి రూ.5000 ఆర్మూర్ మెజిస్ట్రేట్ న్యాయాధికారి దీప్తి వేముల తీర్పు వెలువరించారని ఎస్సై నారాయణ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం 2019 సంవత్సరంలో మెండోర మండలం పోచంపాడ్ గ్రామానికి చెందిన బండారి మోహన్‌సింగ్, రాహుల్ అదే గ్రామంలో అసిస్టెంట్ లైన్‌మెన్‌గా విధులు నిర్వస్తున్న అరిఫ్ హుస్సేన్ డ్యూటీలో ఉన్న సమయంలో అనవసరంగా అతనితో గొడవ పెట్టుకుని నిందితుడు తన చేతికి ఉన్న కడియంతో కొట్టి గాయపరిచాడని మెండోర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. అప్పటి ఎస్సై కృష్ణమూర్తి కేసు నమోదు చేసి ఆర్మూర్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా ఏపీపీజీ రామకృష్ణ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి నేరం రుజువు కావడంతో రూ.5000 జరిమానా విధించారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

జక్రాన్‌పల్లి, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి):మండలంలోని బాలనగర్, సికింద్రాపూర్ గ్రామాల మధ్య 44వ జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీ కొని డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన బైరం రవీంద్రవర్మ (37) మృతిచెందినట్లు ఎస్సై సీహెచ్ తిరుపతి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి ఆర్మూర్ వైపు నుంచి ఇంటికి నడుచుకుంటు డిచ్‌పల్లివైపు వెళ్తుండగా వెనుకనుంచి గుర్తుతెలియని వాహనం అతనిని ఢీ కొందని తెలిపారు. తీవ్ర గాయాలైన బైరం రవీంద్రవర్మను చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం బైరం రవీంద్రవర్మ మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తు దర్యాప్తు చేస్తున్నారన్నారు.

విద్యారులు ఉన్నత స్థాయికి ఎదగాలి : బాల్కొండ ఎమ్మెల్యే

వేల్పూర్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి):విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానంలో నిలిచి తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు తీసుకురావాలని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. వేల్పూర్ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి జరిగిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులో లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటి సాధనకు కృషిచేస్తే విజేతలుగా నిలుస్తారన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, సంజీవ్‌రెడ్డిలను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి, ఎంఈవో రేణుక, హెచ్ఎం రాజన్న పాల్గొన్నారు.

ఫటా.. ఫట్...

ఐదు శాతం రాయితీతో పన్నులు చెల్లించాలి

● రాజు, మున్సిపల్ కమిషనర్



పట్టణ ప్రజలు ఈ నెలాఖరు వరకు ఇంటి పన్నులకు ఐదు శాతం ముందస్తు రాయితీని వినియోగించుకొని ఇంటి పన్నులు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ రాజు 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రజలను కోరారు.

ఆంధ్రజ్యోతి: 2024-25 సంవత్సరంలో ఇంటి పన్నులను ఎంత వరకు వసులు చేశారు?

కమిషనర్: మార్చి 31 వరకు 77.86 శాతం ఇంటి పన్నులను బిల్ కలెక్టర్లు ప్రజల సహకారంతో వసూలు చేశాము. దీంతో మున్సిపల్‌కు 5 కోట్ల 40 లక్షలు ఆదాయం సమకూరింది. లక్ష్యాన్ని చేదించడం జరిగింది.

ఆంధ్రజ్యోతి: .పన్ను వసూల్లో ఉమ్మడి జిల్లాలో ఏ స్థానంలో ఉంది?

కమిషనర్: ఉమ్మడి జిల్లాలో పన్ను వసూలు మొదటి స్థానం రావడంతో సీడీఎంఏ అధికారులు ప్రశంస పత్రాన్ని అందజేశారు. దీంతో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.కోటి 84 లక్షల లక్ష్యాన్ని చేదించినాం.

ఆంధ్రజ్యోతి: ట్రేడ్ లైసెన్స్ పన్ను ఎంత వరకు వసూలు చేశారు.?

కమిషనర్: 2024-25 సంవత్సరానికి సుమారు 2వేల ట్రేడ్ లైసెన్స్‌లకు రూ. 50 లక్షల వరకు పన్ను వసూలు చేశాం. ఇదియే కొన్నింటికి ముందస్తు రెన్యూవల్ కూడా చేయించాం.

ఆంధ్రజ్యోతి: ఎల్ఆర్ఎస్‌ను ఎంతమంది లబ్దిదారులు వినియోగించుకున్నారు?

కమిషనర్: మున్సిపల్ పరిధిలో 3100 లబ్ధిదారులకు గాను 1070 ఎల్ఆర్ఎస్ ను వినియోగించుకున్నారు. ఈ నెల 30 వరకు 25 శాతం రాయితీతో లబ్ధిదారులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఆంధ్రజ్యోతి: మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులు చేపడుతున్నారా?

కమిషనర్: ఇటీవల టీయుఎఫ్ఐడిసి నిధులు 14 కోట్లు మంజూరు అయ్యాయి. వారం రోజుల్లో టెండర్లను ఆహ్వానించి వార్డులలో అత్యవసరమైన డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లలను చేపడతాం.

● (ఆర్మూర్ టౌన్, ఆంధ్రజ్యోతి)



గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న వైద్య విద్యార్థినులు

వైద్య కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో శుక్రవారం రాత్రి 7వ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. 2019 బ్యాచ్‌కు చెందిన 119 మంది వైద్య విద్యార్థులకు వైద్య పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాంధీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కె.ఇందిర హాజరై పట్టాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శివప్రసాద్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్స్ నాగమోహన్, కిశోర్‌కుమార్, జలగం తిరుపతిరావు, డిప్యూటీ సూపరింటెండెంట్ రవికిరణ్, సరస్వతి, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

డిచ్‌పల్లి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): సుద్దపల్లి గురుకుల పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్ర మానికి హాజరైన కార్మిక విభాగం అధికారి యోహాన్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో రాణించలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నళిని, ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు ఉన్నారు.





సుద్దపల్లి గురుకుల పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

కన్కల్-చందాపూర్ రోడ్డుకు మోక్షం కలిగేనా..!?

● కంకర తేలిన రోడ్డుతో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు, రైతులు ● కన్నెత్తి చూడని అధికారులు
● రోడ్డు బాగుపడితే మూడు గ్రామాల ప్రజలకు తీరనున్న కష్టాలు



కంకర తేలి ఇబ్బందికరంగా ఉన్న కన్కల్, చందాపూర్ రోడ్డు

తాడ్వాయి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఒకపక్క గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుంటే అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఎల్లారెడ్డి నియోజకవర్గ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు పనిచేస్తుంటే మా గ్రామ రోడ్డును కూడా బాగు చేయాలని గ్రామస్తులు అంటున్నారు. గ్రామీణ రోడ్లు బాగుపడి రైతుల కష్టాలు తీర్చాలని పదేపదే అధికారులకు చెబుతున్నారు. కానీ మండలంలోని కన్కల్ - చందాపూర్ రోడ్డుకు మాత్రం మోక్షం కలగడం లేదు. గత 20 సంవత్సరాల క్రితం కంకర రోడ్డు కన్కల్ మీదుగా చందాపూర్ వరకు వేశారు. దీనితో కన్కల్, చందాపూర్, దేవాయిపల్లి, కాళోజి వాడి, సంగోజువాడి, బ్రాహ్మణపల్లి మీదుగా ఎన్‌హెచ్ 47 హైవే రోడ్డుకు దగ్గరగా ఉంటుంది. ఈ రోడ్డు మరమ్మతులు లేక రైతులకు ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా తయారయింది. వర్షాకాలం అయితే రైతుల బాధలు వర్ణణాతీతం. రోడ్డుపై నడవాలంటేనే రైతులు ప్రయాణికులు వర్షాకాలం భయపడుతున్నారు. ఈ రోడ్డు బాగు చేయడంతో మూడు గ్రామాల రైతులకు ప్రయాణికులకు ఎంతో అనుకూలంగా ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. ప్రభుత్వం గ్రామీణ రోడ్లకు మహర్దశ తీసుక వస్తుంటే కొన్ని పల్లెల్లోని రోడ్లు యథావిధిగా ఉంటున్నాయి. అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు అంటున్నారు. తమ బాధలు ఎప్పుడు తీరుతాయోనని చందాపూర్ గ్రామ రైతులు ఎదురు చూస్తున్నారు. వర్షాకాలం రోడ్డుపై నడవలేని స్థితిలో ఉంటుందని ఆయా గ్రామాల రైతులు వాపోతున్నారు. ఈ రోడ్డు రైతుల పంటచేళ్లలోకి పోవడానికి అనువుగా ఉంటుందని చందాపూర్, కన్కల్ గ్రామస్థులు అంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఈ రోడ్డును మరమ్మతు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే తమ గ్రామంపై దృష్టి సాధించి రోడ్డును బాగు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

● వర్షాకాలంలో రోడ్డుపై నడవాలంటే ఇబ్బంది



వర్షాకాలంలో రోడ్డుపై నడవాలంటే చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. రైతులు ఎరువులను తీసుకువెళ్లాలంటే కష్టంగా తయారైంది. ఈ రోడ్డు బాగు చేయడంతో మూడు గ్రామా ల ప్రజలకు, రైతులకు అనుకూలంగా ఉంటుంది.

- పైడి విఠల్‌రెడ్డి, రైతు, చందాపూర్

● రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి



ఈ రోడ్డుతో మూడు గ్రామాల ప్రజలకు, రైతులకు అనుకూలంగా ఉంటుంది. ఈ రోడ్డు ఎన్‌హెచ్47 హైవేకు దగ్గరగా ఉంటుంది. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి.

- రాజేశ్వర్‌రెడ్డి, రైతు, చందాపూర్

నెలాఖరు లోగా దుకాణ సముదాయల టెండర్లు పూర్తి

● ఆర్టీసీ ఆర్ఎం జ్యోత్స్న



డిచ్‌పల్లి బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సుల వివరాలను తెలుసుకుంటున్న ఆర్ఎం

డిచ్‌పల్లి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి బస్టాండు ఆవరణలో చిరు వ్యాపారుల కోసం వ్యాపార సముదాయల టెండర్‌ల ప్రక్రియ ఏప్రిల్ నెలకారు లోపు పూర్తి చేస్తామని వ్యాపారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జ్యోత్స్న అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం డిచ్‌పల్లి ఆర్టీసీ బస్టాండ్‌ని డీఎం ఆనంద్‌తో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్టాండులో సౌకర్యాలు స్వయంగా పరిశీలించారు. ప్రయాణికులకు తాగునీటి సదుపాయం, ఫ్యాన్లు బాగు చేయించాలని కంట్రోలర్ చందర్ రాథోడ్‌కు సూచించారు. నామినేషన్ ప్రక్రియ వ్యాపార సముదాయలకు ఆరు నెలల పాటు మాత్రమే ఉంటుందని అలా వ్యాపార సముదాయలు కావల్సిన వారు సంప్రదించాలని సూచించారు. బస్టాండ్‌లో మూత్రశాలల పక్కన అపరిశుభ్రంగా ఉన్న కంకర కుప్పలను తీసివేయాలని ఆదేశించారు. సమూదాయంలోని 10మడిగెలు టెండర్‌ల ప్రక్రియలో పాల్గొనేందుకు ప్రతీ ఒక్కరికి అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. అన్ని డిపోల ఆర్టీసీ నాన్‌స్టాప్, రాజదాని బస్సులు తప్ప మిగతా బస్సులకు డిచ్‌పల్లి బస్టాండ్‌లో స్టాప్ కల్పించామని పేర్కొన్నారు. ఆమె వెంట డిపో మేనేజర్ ఆనంద్, అసిస్టెంట్ మేనేజర్ సత్యనారాయణ, కంట్రోలర్ చందర్‌నాయక్ ఉన్నారు.

కాంటా పెట్టరు.. వడ్లు కొనరు!

● మేచర్ వచ్చినా కూడా ధాన్యం వైపు కన్నెత్తిచూడని అధికారులు
● కల్లాల్లోనే పొద్దు పోగొట్టుకుంటున్నరైతులు ● చిరు జల్లులకు తడిసి ముద్దవుతున్న ఎండిన ధాన్యం

నసురుల్లాబాద్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): రైతులకు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలను బేఖాతారు చేస్తూ రైతులకు ఇబ్బందులు గురిచేస్తున్న దుర్కి సహకార సంఘ అధికారుల తీరుపై పలువురు రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రతినిత్యం కలెక్టర్ సమావేశాలు ఏర్పాటు చేస్తూ ధాన్యాన్ని వెంటనే కొనాలి అని చెప్పినా కూడా, పెడ చెవిన పెడుతున్న సహకార సంఘ అధికారుల తీరుపై రైతులు మండి పడుతున్నారు. నసురుల్లాబాద్ మండలంలోని అంకోల్ తండా గ్రామంలో వడ్లు ఎండపోసి వారం రోజులు గడుస్తున్నా కూడా సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి వడ్లు కొనుగోలు చేయక పోవడం విడ్డూరం. దీంతో గురువారం పడిన చిరుజల్లులకు వడ్లు తడిసిముద్దవుతున్నాయని, వడ్లు కొనుగోలు చేయకపోవడంతో రైతులు రాత్రి పగలు వడ్ల కల్లాల్లోనే పొద్దు పోగొట్టుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కంటాను ఏర్పాటు చేసి, వడ్లు కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

● కాంటాను ఏర్పాటు చేసి వడ్లు కొనాలి



తాము కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని సొసైటీ అధికారులు కాంటాను ఏర్పాటు చేసి తమ వద్ద నుంచి వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.

- కేతావత్ మోహన్, రైతు

● కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదు



పంట పొలాల్లో కోసి వారం రోజులు అయింది. కాని ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయక పోవడంతో రోడ్లపై వడ్లను ఎండ పోసుకుంటున్నాం.

- లచ్చిరాం, రైతు, అంకోల్ తండా

● చిరు జల్లులకు వడ్లు తడిసాయి



గురువారం పడిన చిరు జల్లుల కు రోడ్డుపై ఆర బెట్టిన వడ్లు తడి సాయి. సొసైటీ అ ధికారులు స్పందించి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

- పవన్, రైతు



గ్రామ పంచాయతీ భవనం



అజామాబాద్ గ్రామంలో రోడ్డుపైనే చెత్త



వెల్లుట్ల పేటలో వృథాగా పోతున్న తాగునీరు

ప్రత్యేక పాలన.. అస్తవ్యస్తం

● గ్రామాలకు వెళ్లని ప్రత్యేక అధికారులు
● కార్యదర్శులపైనే పెరిగిన పని భారం
● పట్టించుకోని అధికారులు

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం ఏదైనా సమస్య ఉంటే ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొంది. సర్పంచుల పదవీకాలం ముగియడంతో గత ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ నుంచి గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించిన విషయం విదితమే. వాటిని పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. దీంతో పంచాయతీ కార్యదర్శులపై పనిభారం ఎక్కువ అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● మండలంలో 31 గ్రామ పంచాయతీలు

ఎల్లారెడ్డి మండలంలో మొత్తం 31 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గత ఏడాది జనవరి 31వ తేదీ వరకు సర్పంచుల పాలన కొనసాగగా ఫిబ్రవరి 1 నుంచి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. దీంతో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన తరువాత వారికి రావాల్సిన బిల్లులు రాకపోవడంతో వారు గ్రామాల జోలికి వెళ్లడం లేదు. గ్రామ పంచాయతీలకు కేటాయించిన అధికారులు ప్రత్యేక కార్యక్రమం అంతే తప్పా ఆ గ్రామాల వైపు కన్నెత్తి చూడటం లేదు. ఈ క్రమంలో ఆయా గ్రామాల్లో ప్రత్యేక పాలన అస్తవ్యస్తంగా తయారైంది. గ్రామాల్లో పారిశుధ్యం అధ్వానంగా మారుతుందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

● నిధుల లేమితో ఇబ్బందులు

ప్రత్యేక అధికారుల పాలనలో కేంద్రం నుంచి వచ్చే నిధులు రాకపోవడంతో రాష్ట్రం నుంచి వచ్చే గ్రాంట్ అంతంత మాత్రమే ఉండటంతో పాలన కష్టతరంగా మారిందని కార్యదర్శులు వాపోతున్నారు. అంతే కాకుండా వీధి దీపాల ఏర్పాటు, ట్రాక్టర్, డీజిల్ ఇతర ఖర్చులకు నిధుల సమస్య ఎక్కువైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో అప్పులు చేసి పనులు చేయించాల్సి వస్తుందని చెబుతున్నారు.

● సమన్వయ లోపం

ప్రభుత్వ కార్యక్రమాలు విజయ వంతం చేసేందుకు గ్రామస్థాయి లోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుంది. కాని ఈ విషయాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు గ్రామాల వైపు శ్రద్ధ చూపించడం లేదు. దీంతో ఆయా గ్రామాల్లో పాలన కుంటు పడుతుంది. చాలా గ్రామాల్లో ప్రత్యేక అధికారులు ఎవరనేది కూడా నేటికీ తెలియని పరిస్థితి నెలకొంది. ప్రతీ గ్రామంలో చెత్తాచెదారం పేరుకు పోవడంతో పాటు మురుగు ఏరులై పారుతుంది. ప్రత్యేక అధికారులు ఈనాడు గ్రామాలకు వచ్చి క్షేత్ర స్థాయిలో తిరిగి సమస్యలను పరిష్కరించిన దాఖాలాలు లేవని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన గ్రామాల్లో పర్యటించి ఆయా సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



వెల్లుట్లపేటలో మురికి కాలువలో నిండిన మురుగు నీరు



వృథాగా ఉన్న పశువుల నీటి తొట్లు

పక్షుల దాహార్తి తీర్చేందుకు నీటి వసతి

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండలంలోని దావల్ మల్కపల్లి గ్రామంలో ఎంపీడీవో ప్రకాశ్ వేసవికాలం దృష్ట్యా పక్షులకు తాగునీటి ఎద్దడి తీర్చడం కోసం గ్రామపంచాయతీ ఆవరణలో వృక్షాల కొమ్మల వద్ద ప్లాస్టిక్ డబ్బాలలో నీటిని నింపి పక్షులకు తాగునీరు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ప్రకాష్ పేర్కొన్నారు. ప్రతీఒక్కరు ఇంటి ఆవరణలో పక్షుల తాగునీటి కోసం డబ్బాలలో నీటిని నింపి ఇంటి ఆవరణలో పెట్టాలని తెలిపారు. ఆయనతో పాటు పంచాయతీ కార్యదర్శి సిబ్బంది ఉన్నారు.



దావల్ మల్కాపల్లిలో పక్షులకు ఏర్పాటు చేసిన తాగు నీరు


పెద్దఎడ్గిలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

ఉపాధి హామీ పనులతో జీవనోపాధి

జుక్కల్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో నిరుపేదలు ఉపాధి పనులు చేసుకొని జీవనోపాధి పొందాలని ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం జుక్కల్ మండలం పెద్దఎడ్గి గ్రామాన్ని ఆయన పరిశీలించి ఉపాధి కూలీలతో మాట్లాడారు. పని ప్రదేశంలో కూలీలు ఉదయం తొందరగా వచ్చి ఎండ వడ దెబ్బ తగలకుండా ముగించుకోవాలని ఆయన అన్నారు.

నాగన్న బావి పూడికతీత

లింగంపేట: మండల కేంద్రంలోని నాగన్న(మెట్ల) బావిలో శుక్రవారం ఉపాధి పనుల్లో భాగంగా కూలీలతో పూడిక తీశారు. బావిలో నీరు పూర్తిగా ఇంకిపోవడంతో బావిలో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించి బావి లోతును పెంచుతున్నారు. పనులను ఎంపీడీవో నరేష్ పరిశీలించారు. నాగన్న బావి వద్ద అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి.

కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

• తహసీల్దార్ లత

బీర్కూర్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని తహసీల్దార్ లత అధికారులకు సూచించారు. శుక్రవారం బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం గంగాధర్, ఏఎంసీ వైస్ చైర్మన్ యామ రాములు, నాయకులు రఘు, పుల్లైన్ బాబురావు, వివిధ శాఖల అధికారులు, విండో డైరెక్టర్లు, రైతులు, మహిళలు, ఐకేపీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ నవమి వేడుకలను జయప్రదం చేయండి

బీర్కూర్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో ఆదివారం జరిగే శ్రీరామ నవమి వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఉదయం 6 గంటలకు స్వామి వారికి అభిషేకం, 8 గంటలకు ఉత్సవ విగ్రహాల మహా శోభాయాత్ర, 10.30 గంటలకు శ్రీరామ జన్మోత్సవం, మధ్యాహ్నం 12.30 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 6 గంటలకు ఆలయ ఆవరణలో పల్లకి సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.


రికార్డులను తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

విధుల నిర్వహణలో అశ్రద్ధగా ఉండొద్దు

● బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి

బిచ్కుంద, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): విధుల నిర్వహణలో పొరపాట్లు జరుగకుండా రెవెన్యూ అధికారులందరు అప్రమత్తంగా ఉండాలి తప్ప అశ్రద్ధగా ఉండొద్దని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. శుక్రవారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆమె పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారు ఎంతటి వారైన ఉపేక్షించవద్దని తెలిపారు. అధికారులందరూ సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, అధికారులు భరత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలిస్తున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

గాంధారి, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్‌నాయక్ అన్నారు. మండలంలో ఎల్ఆర్ఎస్ కాల్ సెంటర్‌ను తనిఖీ చేసి తొందరగా పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు. రాజీవ్‌యువ వికాస్ పథకం కోసం అప్లికేషన్‌లు ఎప్పటికప్పుడు పరిశీలించి మండల కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌లైన్ సెంటర్‌లో అందు బాటులో ఉంచాలని సూచించారు. బ్రహ్మణపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని పరిశీలించి నిర్మాణాలను తొందరగా పూర్తి అయ్యేలా ప్లాన్ చేసుకోవాలని తెలిపారు. బ్రహ్మణపల్లి గ్రామంలో పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. అనంతరం రేషన్‌షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీవో లక్ష్మీనారాయణ, ఆర్ఐ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

● జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ఖైదీలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి అన్నారు. కామారెడ్డి సబ్ జైలును శుక్రవారం ఆమె పరిశీలించారు. ఖైదీల సౌకర్యాలు, వివరాలు తెలుసుకుని వాళ్ల హక్కులు, చట్టాల గురించి వివరించారు. సత్ప్రవర్తనతో మెదిలి జీవితాలు సరైన దారిలో నడవాలని సూచించారు. కంప్లయింట్ బాక్స్, వంట గది, పరిసర ప్రాంతాలు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది సురేష్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీనివాస్‌రావు, సబ్ జైలు సూపరింటెండెంట్ సంజీవరెడ్డి, జిల్లా న్యాయా సేవాధికార సంస్థ సిబ్బంది ఖాజాసమి ఉల్లాహ్‌ఖాన్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే పోచారం


రైతునగర్‌లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పోచారం

బీర్కూర్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం రైతునగర్ గ్రామంలోని రేషన్ షాపులో శుక్రవారం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది వరకు సంపన్నులు మాత్రమే తినే సన్న బియ్యాన్ని పేదలకు కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో సుమారు 11 వేల డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించామన్నారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే వారు ముందుకు వస్తే వారికి ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే వారికి రూ.ఐదు లక్షలను విడతల వారీగా బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. వరి కోతలు ప్రారంభమైన దృష్ట్యా గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వానాకాలం పంట కోసం మే నెలలోనే వ్యవసాయ పనులు పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలన్నారు. జూన్‌లో నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి నీళ్లు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ శ్యామల, తహసీల్దార్ లత, ఏఎంసీ వైఎస్ చైర్మెన్ యామ రాములు, నాయకులు శశికాంత్, శంకర్, రఘు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి ఆదర్శం అంకోల్ క్యాంప్

నసురుల్లాబాద్: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం అభివృద్ధి చెందిన గ్రామాల్లో రాష్ట్రానికి ఆదర్శం అంకోల్ క్యాంప్ అని రాష్ట్ర వ్యవసాయ ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నసురుల్లాబాద్ మండలంలోని అంకోల్ క్యాంప్ గ్రామంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కేవలం ధనిక కుటుంబాలు మాత్రమే సన్న బియ్యం తినే వారిని, పేద కుటుంబాలు సైతం సన్నబియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటింటికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాలని క్షేత్ర స్థాయిలో అమలు చేసి ప్రజలకు అందిస్తున్న మాజీ సర్పంచ్ వెంకటరమణను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల, మైలారం మాజీ సొసైటీ చైర్మన్ పెర్క శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు విఠల్, కంది మల్లేష్, మజీద్, యూసుఫ్, ఇక్బాల్, మైస గౌడ్, సాయిలు, మోహన్, మారుతి పటేల్, ఆయా శాఖల అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాతను అవమానపరిచేలా మాట్లాడటం సిగ్గుచేటు


భిక్కనూరులో జై బాపు, జైభీమ్, జై సంవిధాన్‌ను నిర్వహిస్తున్న దృశ్యం

గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి

భిక్కనూరు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంమంత్రి అవమానపరిచేలా మాట్లాడటం సిగ్గుచేటని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. శుక్రవారం భిక్కనూరు మండలంలోని తిప్పాపూర్, రామేశ్వర్‌పల్లి గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో బాగంగా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరోసారి అంబేద్కర్‌ను అవమానపరిచేలా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతీ గ్రామంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఎడ్ల రాజారెడ్డి, నాయకులు లింబాద్రి, సుదర్శన్, కుంట లింగారెడ్డి, తుడుం జీవన్, బాపురెడ్డి, సిద్దరాములు, స్వామి, మోహన్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, రాంచంద్రం, రాజు, ఆయాగ్రామాల నాయకులు పాల్గొన్నారు.

'రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి'

మద్నూర్: రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని మద్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిలు అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం కల్పించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు. అంతకు ముందు ఆయా గ్రామాల మీదుగా పాదయాత్ర కొనసాగింది. పాదయాత్రలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని రాజ్యాంగం పరిరక్షణకు నడుము బిగించాలని కోరారు. మండలంలోని ఆయా గ్రామాల్లో జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు రాజ్యాంగంపై అవగాహన కల్పిస్తూ గోజెగావ్, తడి హిప్పర్గా గ్రామాల్లో పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో విఠల్ గురుజీ, బండి గోపి, రాంపటేల్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు


కౌలాస్ గ్రామంలో నేల కొరిగిన జొన్న పంట


వరి పంటలను పరిశీలిస్తున్న అధికారులు

బిచ్కుంద, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): అకాల వర్షానికి దెబ్బతిన్న వరి, జొన్న పంటలను జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్ పరిశీలించారు. శుక్రవారం మండలంలోని వాజిద్‌నగర్ గ్రామంలో వర్షానికి నేలకొరిగిన నష్టం వాటిల్లిన వరి పంటలను పరిశీలించి పంటల వివరాలు నివేదికను అందజేయాలని అధికారులకు సూచించారు. మండలంలోని గుండెనెమలిలో 50 ఎకరాలు, బండరెంజల్‌లో 65 ఎకరాలు, వాజిద్‌నగర్‌లో 150 ఎకరాలు, సీతారాంపల్లిలో 30 ఎకరాలు, మాన్యపూర్‌లో 150 ఎకరాలు, పుల్కల్‌లో 135 ఎకరాలు,పెద్దదేవాడలో 40 ఎకరాలు పంటలకు నష్టం వాటిల్లినట్లు ఏవో అర్చన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు లక్ష్మణ్, దయానంద్, సాయికిషోర్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్: జుక్కల్ మండలంలో వివిధ గ్రామాల్లో గురువారం అకాల వర్షం కురవడంతో జొన్న పంటలు నేలకొరిగాయి. పంట దిగుబడి నష్టం వాటిల్లిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉరుములు, గాలి విపరీతంగా వీచి వర్షం కురవడంతో జొన్న పంటలు నేలపై వాలాయి. జొన్న పంట ఎకరానికి 20 కింటాళ్ల దిగుబడి వచ్చేది. అకాల వర్షాలతో జొన్నలు దిగుబడి తగ్గే అవకాశం ఉంది, రైతులు అంచనా వేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అధికారులు సర్వే చేపట్టి నష్టపోయిన పంట వివరాలను నమోదు చేసుకొని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. శుక్రవారం వ్యవసాయ అధికారులు నష్టపోయిన పంటలను పరిశీలించి నివేదిక పంపుతామని వ్యవసాయ అధికారులు తెలిపారు.


పెద్దకొడప్‌గల్‌లో మూసి ఉంచిన పశువుల ఆసుపత్రి

సిబ్బంది రాక మూసి ఉంచిన పశువుల ఆసుపత్రి

పెద్ద కొడప్‌గల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): సిబ్బంది అలసత్వమో, అధికారుల నిర్లక్ష్యమో తెలియదు కానీ పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలో గల పశువుల ఆసుపత్రి సిబ్బంది రాక శుక్రవారం మూత పడింది. మండల కేంద్రంతో పాటు, ఆయా గ్రామాల్లో గల పశువులకు చికిత్స అందించడానికి మండల కేంద్రంలో పశువుల ఆసుపత్రి ఉండగా, ఈ ఆసుపత్రిలో ప్రస్తుతం ఒక వైద్యులు, ఒక కార్యాలయ సహాయకులు పని చేస్తున్నారు. అయితే శుక్రవారం వైద్యునితో పాటు, సహాయకులు రాకపోవడంతో ఆసుపత్రి మూత పడింది. వేసవి కాలంలో పశువులకు ఏదైనా అత్యవసర చికిత్స అవసరం ఉంటే పరిస్థితి ఏంటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆసుపత్రిలో గల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన జేఎంకేపీఎం డైరెక్టర్లు


ఎమ్మెల్యేకు పసుపు పొడర్‌ను అందిస్తున్న డైరెక్టర్లు

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిని శుక్రవారం జేఎంకేపీఎం పసుపు రైతు ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్‌లు కలిసి నేచురల్ పసుపు పౌడర్‌ను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతం చేసే దిశగా సహాయ సహకారాలు అందించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి భవిష్యత్తులో దళారుల వ్యవస్థ తగ్గేలా చేయాలని తెలిపారు. ఇందూరు పసుపు అనే బ్రాండ్‌ను ప్రమోట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పాటుకురి తిరుపతిరెడ్డి, విద్యామారి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలి


కామారెడ్డిలో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 47వ వార్డులో పట్టణ పోలీసులు ఐపీఎల్ బెట్టింగ్, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటిసమాజంలో జరుగుతున్న సైబర్ క్రైంమోసాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగిఉండాలని తెలిపారు. ఫోన్లకు వచ్చే లింక్‌లను ఓపెన్ చేసి ప్రమాదంలో చిక్కుకొవద్దని బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేసుకోవద్దని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల యువత అప్పుల పాలై,ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతూ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్‌లు నరేష్, గంగాప్రసాద్, బీఆర్ఎస్ నాయకుడు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ: ఆన్‌లైన్ మోసాలకు గురికావద్దని ఏఎస్సై జానీ పాషా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రజలకు వివిధ విషయాలపై అవగాహన కల్పించారు. కొత్త వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ, ఏటీఎం పిన్ నంబర్ చెప్పాలని అడిగితే చెప్పకూడదన్నారు. బ్యాంక్ అధికారులమని ఖాతా నంబర్ వివరాలను అడిగిన చెప్పకుండా ఉండాలన్నారు. ఎవరైన ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో పీసీలు చంద్రకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి ఒకరి మృతి

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి పెద్దచెరువులో శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి చెరువులో పడి మృతి చెందాడని ఎస్ఐ రాజు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వయస్సు సుమారు 50 సంవత్సరాలు ఉంటాయని, తెల్లగడ్డం ఉందని తెలిపారు. బట్టలు చెరువు గట్టుపైన పెట్టి నీళ్లలోకి దూకి చనిపోయినట్లుగా గుర్తించామని తెలిపారు. ఎవరైన మృతి చెందిన వ్యక్తిని గుర్తిస్తే దేవునిపల్లి పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

సదాశివనగర్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన నిమ్మల బోయిన సందీప్ (29) అప్పులు బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు శుక్రవారం తెలిపారు. స్టాక్ మార్కెట్‌లో డబ్బులు పెట్టుబడిపెట్టి లాస్ కావడం, చాలా రకాల క్రెడిట్ కార్డులు తీసుకుని, లోన్ యాప్‌లో కూడా డబ్బులు తీసుకున్నట్లు తెలిపారు. అన్ని విధాలుగా అప్పులు చేసి వాటిని షేర్ మార్కెట్‌లో పెట్టి నష్టపోయి ఇబ్బందులు పడగా, బ్యాంకు వాళ్లు వసూళ్లకు రావడం, మిగతావాళ్లు ఇంటికి రావ డంతో డబ్బులు లేక ఇబ్బంది పడి హైదరాబాద్‌లోని అద్దె ఇంట్లో ఉరేసుకుని చనిపోయినట్లు తెలిపారు. గత ఐదు నెలల క్రితం సందీప్ మ్యారేజ్ కూడా చేసుకున్నట్లు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

నాగిరెడ్డిపేట, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో ఆవు మృతి చెందిన ఘటన శుక్రవారం మండలంలోని మెల్లకుంట తండాలో జరిగింది. మండలంలోని మెల్లకుంట తండాకు చెందిన మూడ లక్ష్మణ్ ఆవు మేత కోసం వెళ్లగా గ్రామ శివారులోని ఎస్ఎస్2 ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఎర్తింగ్ వైర్ వద్ద విద్యుత్ షాక్ తగిలి ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో తనకు తీవ్రంగా నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని బాధితుడు మూడ లక్ష్మణ్ కోరారు.


కుస్తీ పోటీల్లో తలపడుతున్న మల్లయోధులు

రసవత్తరంగా కుస్తీ పోటీలు

గాంధారి, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామంలో శుక్రవారం కుస్తీ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలను నిర్వహించడంతో కుస్తీలు రసవత్తరంగా కొనసాగాయి. ఈ పోటీలకు మండలంలోని మల్లయోధుల తో పాటు వివిధ గ్రామాల్లో ఉన్న మల్లయోధులు పాల్గొన్నారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

మా భూమి రథయాత్ర కరపత్రాల ఆవిష్కరణ

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర కార్యక్రమాన్ని ఈనెల 14న ఆదిలాబాద్ జిల్లాలో చేపడుతున్నట్లు ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుమన్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో లక్ష కిలో మీటర్ల మా భూమి రథయాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో 90శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, అణగారిన వర్గాల ప్రజలకు రాజకీయ చైతన్యాన్ని కలిపించి రాజ్యాధికారాన్ని స్థాపించడమే ధ్యేయంగా ధర్మ సమాజ్ పార్టీ పని చేస్తుందని తెలిపారు. ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారధన్ మహారాజు చేపట్టిన లక్ష కిలోమీటర్ల రథయాత్రలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మణ్, జిల్లా కన్వీనర్ బోలేశ్వర్, జిల్లా నాయకులు రాజశేఖర్, రాజు,శివరామకృష్ణలు పాల్గొన్నారు.


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఘనంగా రాజరాజేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

సదాశివనగర్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని వజ్జపల్లి గ్రామంలో శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. రెండు రోజులుగా నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా గాంధారి మండల మాజీ జడ్పీటీసీ తానాజీరావు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నాం శివ పార్వతుల కల్యాణం చూడముచ్చటగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించారు. అనంతరం గ్రామ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రం నర్సయ్య, ఉప సర్పంచ్ ప్రభాకర్‌రావు, రామారావు, ఆంజనేయులు, శ్యామ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



సినిమా గైడ్ కామారెడ్డి

కామారెడ్డి

దర్శన్ - రాబిన్ హుడ్
ప్రియా 70 - స్టేట్ వర్సెస్ నోబడి
ప్రియా 35 - శారీ

బాన్సువాడ

మహేశ్వరి - మ్యాడ్ స్క్వేర్
వెంకటేశ్వర - ధీర వీర శూర



చికెన్ ధరలు

రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	110	150	180
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

